సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శనివారం | 24 మే 2025












# పసుపు జెండా మనందరి అజెండా



'మహానాడు' పసుపు సైనికులకు అతిపెద్ద పండుగ

కడప 'మహానాడు'కు లక్షలాదిగా తరలివెళదాం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణ, మంత్రి స్వామి పిలుపు

ఒంగోలులో అట్టహాసంగా టిడిపి జిల్లా మహానాడు

మహానాడులో 39 కీలక అంశాలు తీర్మానం

ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

ఒంగోలులో శాశ్వత జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు

8 లో...









# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి




- అర్హులందరికీ ఇళ్ళ పట్టాలు, అక్రిడిటేషన్లు అందిస్తాం
- ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం
- రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి
- అట్టహాసంగా ఒంగోలులో ఏపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభ
- హాజరైన ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలు
- ఏపిడబ్ల్యూజెఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

4,5 లో...



# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరిం చారు. ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందు కు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. చీరాల నియోజకవర్గంలోని ప్రజల సమ స్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్య ను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధి తుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సూచించారు. చీరాల నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరిం చా రు రానున్న రోజుల్లో చీరాల నియోజకవర్గంలోని అ న్నీ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## ఎంపిపి హరినాథ్‌బాబు జన్మదిన వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు జన్మదిన వేడుకలు గురువారం రాత్రి మండల కేంద్రమైన నిజాంపట్నం ఆయన వాసనలో అభిమానులు, నాయకులు, ఘనంగా జరుపుకున్నారు. నిజాంపట్నం లోని అన్ని వర్గాల ప్రజలు, అభిమానులు ఈ వేడుకలలో పాల్గొని హరినాథ్ బాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి నాజర్ ఖాన్ మాట్లాడుతూ జననాయకుడు ఎం .హరినాథ్ బాబు జన్మదిన వేడుకలు జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలంటూ పూలదండలు దృశ్యాలతో సత్కరించి కేకును కత్తిరించి పంపిణీ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నిజాంపట్నంలోని అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరినాథ్ బాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గొంగూర శ్రీను, అన్వర్, పార్క్, కన్నానాగేంద్రబాబు, రాముడు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి నేత మన్నేపల్లి కార్తీక్‌ను ఆహ్వానించిన గంగమ్మతల్లి ఉత్సవ కమిటీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం, డిజిపేట రహదారి కెజిబివి సమీపంలోని శ్రీగంగమ్మతల్లి దేవస్థానం నందు శుక్రవారం నుండి ఆదివారం వరకు జరగనున్న తిరునాళ్ళ సందర్భంగా ఉత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం తెలుగుదేశం యువనేత, సిఎస్‌పురం పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడుకు దేవస్థానం కమిటీ నిర్వాహకులు అంద జేశారు. ఈ సందర్భంగా గంగమ్మతల్లి దేవస్థానం నందు జరగనున్న ఉత్సవా లలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో మన్నేపల్లి కార్తీక్‌ను కలిసినవారిలో దేవస్థానం కమిటీ ప్రతినిధులు, షీప్ సొసైటీ జిల్లాఅధ్యక్షుడు తోడేటి గోపి, కుక్కల తిరపతయ్య, దిబ్బమడుగు రమణయ్య, ఇండ్ల బాలయ్య, ఆలా లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## రోటరీ క్లబ్ వృద్ధులకు అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో వారి స్నేహితు డు గుంటూరు వాస్తవ్యులు అల్లు ప్రదీప్ తండ్రి కీర్తిశేషులు అల్లు శ్రీనివాస్ నాలుగో వర్ధంతి సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్ర మంలో రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మద్దుమాల కోటేశ్వర రావు, మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి పాల్గొ న్నారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపాధి పనులను ఏపీఓ తనిఖీ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొందూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఏపీవో మాచర్ల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఉపాధి పనులలో కొలతలలో తేడా రాకుండా పనులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే ఉపాధి కూలీలకు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ షాపుల్లోనే రేషన్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వచ్చేనెల ఒకటవ తేదీ నుండి రేషన్ షాపుల్లో ప్రజలకు సంబంధించిన రేషన్ సరుకులు రేషన్ డీలర్లు ద్వారా ఇస్తారు. అని తహసీల్దార్ పద్మావతి అన్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పద్మావతి, సి ఎస్ డి టి ఓంకార్ అధ్యక్షతన మండల రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండియు వాహనాలను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేశారు. పాత పద్ధతిలోని రేషన్ షాపులు ద్వారా ప్రజలకు సరుకులు పంపిణీ చేస్తారు. రేషన్ డీలర్లు దివ్యాంగులకు, వృద్ధులకు డోర్ డెలివరీ ద్వారా రేషన్ పంపిణీ చేయాలి. ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రజలకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలి. కార్డుదారులకు ఇబ్బంది లేకుండా చేసి సమన్వయం పాటించాలి స్టాక్ బోర్డులు తప్పనిసరిగా ఉంచాలి. క్రమశిక్షణ లేని డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఆమె తెలిపారు. సి ఎస్ డి టి ఓంకార్ మాట్లాడుతూ జూన్ 1వ తేదీన ప్రతి రేషన్ డీలర్లు రేషన్ షాపును పూలతో అలంకరించి స్థానిక కూటమి నాయకులు పిలిచి ఓపెన్ చేయించాలని తెలిపారు. కడలిలో మన షాప్ మన రేషన్ అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మౌనిక, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్,చెరుకుపల్లి మండల రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగుల పున్నారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రిపురం రవిచంద్ర రెడ్డి, గంగా రత్తయ్య, ఈ ఊరి దుర్గాప్రసాద్, రజిని మండల రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

## మీడియా మిత్రులకు అండగా ఉంటా - ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: ఒంగోలులోని డీ మార్ట్ ప్రక్కన ఎమ్ఎస్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 6వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా హాజరైన చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య మీడియా మిత్రులను ఉద్దేశించి మాట్లాడారు. చీరాల నియోజకవర్గంలోని విలేకర్లందరికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషిస్తున్న జర్నలిస్ట్ సోదరులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ లక్ష్మీ, టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ బాలాజీ, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటి కొనసాగించాలి: సిపిఎం డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ట్రిబుల్ ఐటి మొదటి సంవత్సరం తరగతులు ఒంగోలులోనే కొనసాగించాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాస రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం తరగతులు నిర్వహిస్తున్న రావు అండ్ నాయుడు కాలేజీకి రాష్ట్ర ప్రభుత్వం అద్దె బకాయిలు చెల్లించి, నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన పన్ను బకాయిలు చెల్లించి తరగతులు ఇక్కడే నిర్వహించేలా చర్య లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఒప్పందం ప్రకారం ప్రభుత్వం నెలకు రూ.15 లక్షలు చొప్పున అద్దెలు చెల్లించకుండా కోట్ల రూపాయల బకాయిలు చెల్లించనందున యాజ మాన్యం ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కారణంగా నగరపాలక సంస్థకు పన్ను చెల్లించనందున నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా నిలుపుదల చేసింద న్నారు. దీంతో విద్యార్థులు నీటి కోసం తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, ట్యాంకర్ల ద్వారా తెప్పించుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం తన తప్పిదం కప్పిపుచ్చుకుని యాజమాన్యం ఖాళీ చేయమన్నారని సాకు చూపి ఇక్కడ చదువుతున్న 1300 మంది విద్యార్థులను ఇడుపులపాయ, నూజివీడు తరలించడం, రెండో సంవత్సరం తరగతి చదువుకు తిరిగి ఒంగోలు ఎస్ఎస్ఎన్ కాలేజీకి రావడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇక్కట్లు ఎదుర్కొంటారని తెలిపారు. అధికారుల చేతగానితనానికి విద్యార్థులను బలి చేయొద్దని హితవు పలికారు. ప్రభుత్వం వెంటనే కాలేజీ అద్దె బకాయిలు చెల్లించి యధావిధిగా కొనసాగించడానికి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## రేషన్ దుకాణాల వద్దనే లబ్ధిదారులకు సరుకులు: తాహశీల్దార్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేర జూన్ 1వ తేదీ నుండి నిత్యావసర సరుకులు తీసుకునే లబ్ధిదారులు రేషన్ దుకా ణాల వద్దకు వచ్చి నిత్యవసర సరుకు లు తీసుకోవలసినదిగా తహసీల్దారు మేకా శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ పంపిణీ వాళ్లను ప్రభుత్వం నిలిపివేస్తున్న దృష్ట్యా రానున్న నెల నుండి రేషన్ దుకాణదారుల వద్దనుండి పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.వయోవృద్ధులకు ఇంటి వద్దకే సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.రేషన్ కార్డు హోల్డర్లకు మండల డీలర్లు సహకరించాలని తహసీల్దారు శ్రీనివాసరావు తెలిపారు.

# శివారు కాలనీ తాగునీటి సమస్య పరిష్కరించాలి: సిపిఎం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ప్రక్రియ లోపాలు సరిచేసి మూడు రోజులకోసారి తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని సిపిఎం నగరకమిటీ డిమాండ్ చేస్తున్నట్లు శుక్రవారం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో సుమారు 50 కాలనీలలో తాగునీటి సరఫరా లేనందున ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మార్చి నెలలో సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య ప్రచార యాత్రలో శివారు కాలనీలలో ప్రజలు వారానికి ఒక్కరోజు ట్యాంకర్ ద్వారా నీరు ఇస్తున్నారని, వారం నిల్వ ఉండడం వల్ల నీటిలో పురుగులు చేరుతున్నట్లు తమ ఆవేదన వ్యక్తం చేశారని గుర్తు చేసారు. తాగడానికి గుక్కెడు మంచినీళ్లు సరఫరా చేయలేని దుస్థితిలో నగరపాలక సంస్థ ఉండడం సిగ్గుచేటన్నారు. ఇదిలా ఉండగా మరికొందరు అక్రమార్కులు ఇదే అదనుగా భావించి ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అక్రమంగా తరలిస్తూ అక్రమ వ్యాపారం చేసుకుంటున్నారని ఆరోపించారు. నీటి సరఫరాపై నిఘా లేకపోవడం వల్ల అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నీటి సరఫరా అంశంపై, పాలక వర్గం, నగరపాలక ఇంజనీరింగ్ అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అక్రమ నీటి సరఫరాను అరికట్టి, శివారు కాలనీల్లో మూడు రోజులకు ఒకసారి రక్షిత మంచినీటిని ట్యాంకర్ ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.







# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**మాతా శిశు వైద్యశాల, జీజీహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలులోని మాతా శిశు వైద్యశాలను, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్)ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను, చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మాతా శిశు వైద్యశాలను సందర్శించి, ఆసుపత్రిలోని ఓపి రిజిస్ట్రేషన్ విధానాన్ని సంబంధిత రిజిస్టర్స్‌ను పరిశీలించారు. జనరల్ ఓపి వార్డును, ఎన్టిఆర్ వైద్యసేవల కౌంటర్‌ను, ఆపరేషన్ థియేటర్‌ను, ఫోస్ట్ నెటల్‌వార్డు, కాన్పుల వార్డు, స్టెరిలైజేషన్ రూమ్‌ను, యాంటినెటల్ వార్డును తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతోపాటు నిర్వహణ, పారిశుధ్య ఏర్పాట్లపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, వైద్యులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని (జీజీహెచ్) సందర్శించి ఆభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ వార్డులను, చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. పేషంట్స్ కు అందిస్తున్న భోజనం జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల్లో అలసత్వాన్ని ప్రదర్శించరాదనీ జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు సత్వరం వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వైద్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు ఒంగోలులోని మాతా శిశు వైద్యశాలను, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్)ను విజిట్ చేసి చేస్తున్న మరమ్మతు పనులను పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుండి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా. శ్రీనివాస నాయక్, మాతా శిశు వైద్యశాల సుపరింటెండెంట్ డా. వెంకట రావు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్) సుపరింటెండెంట్ డా. ఏడుకొండలు, సంబంధిత ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడు వేదికగా దర్శి అభివృద్ధికి ప్రతిపాదనలు

**బర్లీ, బ్యారన్ పొగాకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి**

**అభివృద్ధిలో ఆదర్శంగా దర్శిని తీర్చిదిద్దుతా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి మేజర్ న్యూస్: ఒంగోలు లో జరిగిన మిని మహానాడు సభ వేదికపై దర్శి మినీ మహానాడులో చేసిన తీర్మానాలను దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జిల్లా మహానాడులో తీర్మానా లు ప్రవేశపెట్టారు.దర్శి నియోజకవర్గ అభివృద్ధి గురించి దర్శిలో పెండింగ్లో ఉన్నటువంటి డ్రైవింగ్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా తీర్మానం చేశారు. ఎన్ఏపి చెరువును ఆధునికరణచేయుటకు నిధులు మంజూరు చేయవలసిందిగా తీర్మానం చేశారు. దొనకొండలో ఇండస్ట్రియల్ పార్క్ త్వరితగతిన ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేసి నియోజకవర్గంలో ప్రజలకు ఉపాధి కల్పించవలసిందిగా తీర్మానం చేశారు. దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతంగా చేయాలని తీర్మానం చేశారు. దొనకొండలో ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దాలి దొనకొండ మరియు కురిచేడు మండలాలను కరువు మండలాలుగా ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని తీర్మానం చేశారు. దర్శి పట్టణంలో ఉన్న డిగ్రీ కాలేజీ కి అవసరమైన పక్కా భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి, బ్యారన్ బర్లి పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలని తీర్మానం చేయడమైనది. స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న అవార్డు ఇవ్వాలి దర్శి ప్రాంతంలో సాంకేతిక విద్య కళాశాలను ప్రారంభించాలని తీర్మానం చేశారు. ముండ్లమూరు మండలం,తాళ్లూరు మండలంలో పదివేల ఎకరాల సాగునీరుకి, తాగునీటికి లిఫ్ట్ ఇరిగేషన్ ఒకటి తీర్మానంగా ప్రవేశ పెట్టడం జరిగింది. నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో గ్రామాల్లో తట్ట మట్టి కూడా వేయని సందర్భంలో దర్శి నియోజకవర్గానికి సిసి రోడ్ల కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయడమైనది. తీర్మానలు అన్నింటిని మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు బలపరిచారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశానికి తరలివెళ్లిన జర్నలిస్టులు

దర్శి మేజర్‌న్యూస్: ఒంగోలులో జరిగే ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశాలకు దర్శి నియోజకవర్గం నుండి జర్నలిస్టులు తరలి వెళ్లారు ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 6వ మహాసభలో శుక్రవారం యం. ఎస్ కళ్యాణ మండపంలో జరిగాయి జర్నలిస్టుల సమస్యలు సమస్యలపై పోరాడేందుకు జిల్లా మహాసభలను ఏర్పాటు చేశారు. ఈ మహాసభల్లో జర్నలిస్టుల సమస్యల గురించి ప్రజాప్రతినిధులకు అధికారులకు తెలియజేసేందుకు వేదిక కానుంది. అందులో భాగంగా నియోజకవర్గంలో జర్నలిస్టులు సమావేశాలకు తరలి వెళ్లారు.



# తెలుగు రాష్ట్రాల నాటక పోటీల బ్రోచర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాల నాటక పోటీలకు సంబంధంచిన బ్రోచర్‌ను శుక్రవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, లైవ్ స్టాక్ ఛైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ రఘుపతి మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి జూన్ 1వ తేదీ వరకు కొప్పోలు కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొప్పోలులో ప్రతిరోజూ రాత్రి 8 గంటల నుంచి 12గంటల వరకు నాటిక పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పోటీల నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేశామన్నారు. పోటీలను వీక్షించడానికి వచ్చే మహిళలకు చీరలను బహుమతిగా ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సురభి ప్రభావతి గారిని సన్మానించనున్నట్టు చెప్పారు. ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి నాటిక పోటీలను తిలకించవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా పోటీల నిర్వాహకులు వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రతి ఏటా నిర్వహిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా భారీ ఎత్తున నాటిక పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎన్నో కళాపరిషత్‌లు తమ నాటికలతో అలరించనున్నాయన్నారు. ఈసందర్భంగా కొప్పోలు కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పారా రమేష్ మాట్లాడుతూ, పోటీలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పోటీలలో పాల్గొనటానికి వచ్చే కళాకారులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై నాటిక పోటీలను తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పోలు కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు సాదినేని, ప్రధాన కార్యదర్శి ఈదర బలరామయ్య, కోశాధికారి తాటిపర్తి పుల్లారెడ్డి, కార్యదర్శి దాసరి జయరావు, ప్రచార కార్యదర్శి కోవెలకుంట్ల బాలకోటయ్య, సభ్యులు ఉన్నం నరసింహారావు, దివి రమేష్, పసల బ్రదర్స్, గద్దల శ్రావణ్, నడికోటీ శ్రీనివాసరావు, బలగాని కోటేశ్వరరావు, షేక్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు



పాపూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులో శుక్రవారం జరిగిన టిడిపి జిల్లా మినీ మహానాడుకు టిడిపి శ్రేణులు తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ పాపూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జిలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), యారవ ప్రసాద్ రెడ్డి తదితరులు తరలి వెళ్లారు.

**నగరపాలక సంస్థ కార్యాలయము - ఒంగోలు**

**వేలం నోటీసు**

ఈ కార్యాలయము ఆర్.ఓ.సి. నెం. 2806/2022-ఎ1, తేది. 23-5-2025 మేరకు ఒంగోలు నగరపాలక సంస్థ యాజమాన్యం నందు గల శ్రీ దామోదరం సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లోని పాత చేపల మార్కెట్ నందలి షాపులు, పూల షాపులు, రీటైల్ షాపులు, మరియు ఎన్.టి.ఆర్. కళాపరిషత్ లీజుకు లీజుకు ఇచ్చుటకు తేది. 05-06-2025న ఉదయం 11.30 గం.లకు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయము నందు టెండర్ / బహిరంగ వేలం షరతులకు లోబడి నిర్వహించబడును. ఇతర వివరముల కొరకు అన్ని ప్రభుత్వ కార్యాలయముల నోటీసు బోర్డు నందు గాని ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయపు నోటీసు బోర్డు నందు ఉంచబడిన వేలం నోటీసు ద్వారా తెలుసుకొనవచ్చును. మరియు కార్యాలయ పనివేళలలో రెవెన్యూ విభాగము నందు సంప్రదించగలరు.

కమీషనరు

ఒంగోలు నగరపాలక సంస్థ

సూర్య www.suryaa.com


## అర్హత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలిస్తాం: ఎమ్మెల్యే జనార్ధన్



ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ విలువలతో కూడిన వృత్తి చేసే వ్యక్తుల్లో జర్నలిస్టులు ముందు వరుసలో ఉంటారన్నారు. ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపటం సరైందే కానీ లోపాయకారి వార్తలు రాయటం మానుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడే సమాచారాన్ని అందించాలని కోరారు. అర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తాను ముందు ఉంటానన్నారు.

## నిజాలు నిర్భయంగా రాయాలి: ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలపై వార్తలు రాసే క్రమంలో ప్రజాప్రతినిధులను సంప్రదించాలని, తాము స్పందించకపోతే కథనాలు రాయవచ్చన్నారు. తద్వారా ప్రభుత్వ సంస్థలు దెబ్బతిని ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. తమ నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందు కృషి చేస్తామని చెప్పారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు వారధి జర్నలిస్టులు: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు వారధిగా జర్నలిస్టులు ఉన్నారని, అటువంటి వారి సంక్షేమానికి తాము కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులు వారికొచ్చే చాలీచాలని జీతాలలో కుటుంబాలు నెట్టుకొస్తున్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. నియోజకవర్గంలోని జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతామని తెలిపారు.

## విలువలతో కూడిన జర్నలిజం అవసరం: ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి అవసరమని, కొందరు జర్నలిస్టులు రాసే కథనాలు ఇబ్బందికరంగా ఉంటున్నాయన్నారు. నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు.

## మీడియా హక్కులను కాపాడాలి: ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్



సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా మీడియాకు ఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తాను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి పెద్దపీట: డాక్టర్ నూకసాని బాలాజీ



జర్నలిస్టుల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులను సమాజంగా గౌరవంగా చూడాలన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం: మేయర్ గంగాడ సుజాత



ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం జరుగుతున్న తీరును ఆనాటి పత్రికలు ప్రజలకు తెలియజేసి ఉత్తేజాన్ని రేకెత్తించాయన్నారు. మంచి పనులను ప్రోత్సహిస్తే మరిన్ని చేయటానికి అవకాశం ఉందని, అదిశగా జర్నలిస్టులు ఆలోచించాలన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి నియోజకవర్గ ఇన్ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసేది జర్నలిస్టులని, నీతి నిజాయితీతో వారు వ్యవహరించాలని కోరారు. జనం నాడి తెలిసినవారని, అవినీతి, అక్రమాలు వెలికితీయాలన్నారు. అటువంటి వారికి అందుబాటులో ఉంటానని, ఎలాంటి వైద్య సదుపాయాలు అవసరమైనా తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.







# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- అర్హులందరికీ ఇళ్ళ పట్టాలు, అక్రిడిటేషన్లు అందిస్తాం
- ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం
- రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి
- అట్టహాసంగా ఒంగోలులో ఏపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభ
- హాజరైన ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలు
- ఏపిడబ్ల్యూజెఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాస్తవాలకు ప్రతిబింభంగా కథనాలు రాయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. ఒంగోలు ఎంఎస్ ఫంక్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్, వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజఎఫ్) జిల్లా మహాసభ శుక్రవారం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహిచారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి స్వామి మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పాటు చేసిన నాలుగో స్తంభం మీడియా అని, ప్రభుత్వం చేస్తున్న లోపాలు ఎత్తిచూపడంలో జర్నలిస్టులకు సాటి లేదన్నారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యేలు సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు ముందుకొస్తున్నా జర్నలిస్టు సంఘాలలోని అంతర్గత సమస్యలతో అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు పోటీపడటంతో తప్పులేదని, అసత్య కథనాలు రాయటం మంచి పద్ధతికాదన్నారు. జర్నలిస్టులను అన్నివిధాలా ఆదుకునేందుకు కృషి చేస్తామని, కొత్త కమిటీకి అభినందనలు తెలియజేశారు.

**దాడులను అరికట్టాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు**





సిపిఎం జిల్లా కార్యదర్శి ఎన్కి మాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అవినీతి – అక్రమాలను జర్నలిస్టులు వెలికి తీస్తారని, అటువంటి వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అవినీతి అక్రమాలు ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని, అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమావేశంలో ఏపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు ప్రసంగించారు. తరువాత ఏపిడబ్ల్యూజెఎఫ్ ప్రధాన కార్యదర్శుల నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం సీనియర్ పాత్రికేయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ఏపి కమ్మ సేవా ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, సీనియర్ పాత్రికేయులు నాతాని బ్రహ్మానందం. కోలా హరిబాబు, ఆర్.రామకృష్ణ, పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ఏపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు సుధాకర్, మాజీ అధ్యక్షులు సిహెచ్ కాశీవిశ్వనాథ్. షేక్ చిన్న కరిముల్లా, దాసరి సునీల్, ఆర్.రాజశేఖర్, బోయపాటి వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి వి.భక్తవత్సలం, టీవీ9 స్టాఫ్ రిపోర్టర్ ఫైరోజ్ బేగ్, టివి5 స్టాఫర్ జనార్ధన్, ఆంధ్రప్రభ బ్యూరో ఇన్చార్జి పి.పి ఇన్చార్జి పి.విజయభాస్కర్ రెడ్డి, పి9 ఎంఎ పి.కిరణ్‌కుమార్, ఎంసిఏ అధ్యక్షులు వి.నాగేశ్వర రావు, ఎడిటర్స్ అండ్ పబ్లిషర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, ఎపిడబ్ల్యుజె ఎఫ్ నాయకులు, జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.



**నూతన జిల్లా కార్యవర్గం వీరే...**

జిల్లా అధ్యక్షులుగా ఎస్కె చిన్న కరిముల్లా, ప్రధాన కార్యదర్శిగా దాసరి సునీల్, ఉపాధ్యక్షులుగా ఓబులశెట్టి రాధాకృష్ణ, ఉప్పుటూరి రాజశేఖర్, రామ కోటిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా రవి కుమార్, రాయపాటి సుధాకర్, తలారి శైలజ, కోశాధికారి వేసుపోగు కోటయ్య (సూర్య), జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జుషీదా, శ్రీనివాసరావు, మహేష్, రెక్కల వెంకటేశ్వరరెడ్డి, మేడికొండ శ్రీనివాసులు, ఎం.శ్రీహరి, షేక్ కరిముల్లా, బి.నాగేశ్వరరావు, ప్రసాద్‌బాబు, చింతలపూడి వాసు, బాబురావులను ఎన్నుకున్నారు.






























సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పేరలిలో ఎమ్మెల్యే వేగేశన జన్మదిన వేడుకలు





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు, టీడీపీ నాయకులు పేరలి బాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజుకు గ్రామస్తులు టపాసులు కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. నరేంద్రవర్మరాజు కేక్ కట్ చేయ గా నాయకులు గ్రామస్తులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.బాలకృష్ణమూర్తి పూల మాలలు వేసి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భం గా నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ పేరలి లో తెలుగుదేశం పార్టీకి గతంలో లేని విధంగా మెజార్టీ ఓట్లు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు,మాజీ రైల్వే బోర్డ్ మెంబర్ నియాజ్,ఎం.బుల్లియ్య ,కాగిత విజయ రాజు,షేక్ బాజి,షేక్ జిలాని, సుభాని పాల్గొన్నారు.






## అంగరంగ వైభవంగా వేగేశన జన్మదిన వేడుకలు

సూర్యా ప్రతినిధి బాపట్ల: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల



ఏరియా ఆసుపత్రి వారి సౌజన్యంతో రక్త దాన శిభిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే అభిమానలు రికార్డ్ స్థాయి లో 156 మంది పాల్గొని రక్త దానం చేశారు. 25 మంది దివ్యంగులకు ట్రై సైకిల్ పంపిణి చేశారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 70 మంది కి 45,00,000 రూపాయలు విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. బాపట్ల జిల్లా అధికారులు, నియోజకవర్గ అధికారులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ, బీజేపి పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాలుగు మండల పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కమిటీ నాయకులు,పార్లమెంట్ కమిటీ నాయకులు, పార్లమెంట్ అనుభంద కమిటీ నాయకలు, నియోజకవర్గ కమిటీ నాయకులు,అనుబంధ కమిటీ నాయకులు,గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజలు, భారీ ఎత్తున పాల్గొని నరేంద్ర వర్మ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





## సొంత నిధులతో వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన





బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీ సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు నరేంద్ర వర్మ కి గ్రామంలో సమస్యలను తెలియచేస్తూ ప్రధాన సమస్యగా ఉన్న వెస్ట్ బాపట్ల ఛానల్ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరగా ఆనాడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే తప్పకుండ వంతెన నిర్మాణం చెప్పడతాము అని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పి4 కార్యక్రమంలో భాగంగా నేడు సొంత నిధులు తో సుబ్బారెడ్డి పాలెం గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం వంతెన ఏర్పాటు చేశారు. ఈ వంతెన ఏర్పాటు తో పడమర బాపట్ల పంచాయతీల్లో డంపింగ్ యార్డ్ కి ఎటువంటి సౌకర్యం లేనందువలన ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా డంపింగ్ యార్డ్ కి సుఖమయం అయినది గతం లో గ్రామస్తులు రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా నేడు వారి ఇబ్బందులు అన్ని తిరిపోయాయి అదే విధంగా ఈ వంతెన ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు మరియు 35 సంవత్సరాల కల నెరవేర్చిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి





సూర్య ప్రతినిధి బాపట్ల: గిరిజనుల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం, స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాలోని గిరిజనుల కొరకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. వేటపాలెంలో 60 మంది యానాది కులానికి చెందిన వారికి ఆలస్యపు జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసియున్నారని, ఆధార్ ఎన్రోల్మెంట్ కొరకు కావలసిన డోమి సెల్ ధ్రువీకరణ పత్రాలు కోరుతూ వచ్చిన ఫిర్యాదునకు ఆయన స్పందించి వెంటనే ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని వేటపాలెం తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు. అక్కయ్య పాలెం పంచాయతీలో 300 యానాదుల కుటుంబాలకు స్మశానం కొరకు స్థల సేకరణ చేసి నివేదిక అందించాలని వేటపాలెం తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు. అనంతరం సామాజిక పెన్షన్ల కొరకు అర్జీ ఇచ్చిన 16 మంది ట్రాన్స్ జెండర్ లకు గుర్తింపు ధ్రువీకరణ పత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు.



## ఎమ్మెల్యే వేగేశనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాడా

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు పుట్టినరోజు సందర్భంగా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లె చిన్న బారి గజమాలతో వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవ చేస్తూ భవిషత్ లో మరిన్ని పదవులు అలంకరించాలని వారు కోరారు

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన చీరాల



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు పుట్టినరోజు సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను ఎట్రావారిపాలెం యూనిట్ ఇం చార్జి చీరాల శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుభాకాంక్షలు తెలిపి న వారిలో కొత్తనందయపాలెం మాజీ సర్పంచ్ రావి రాం బాబు రెడ్డి,వార్డు మెంబర్ ఎట్రా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నామన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పుట్టినరోజు వేడుకలో పాల్గొని దుశ్యాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, పిట్లవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), సత్యనారాయణ మాస్టారు, నామన శ్యామ్ కుమార్, కాటూరి రత్నకుమార్, చల్లపల్లి ఏసోబు, కొక్కిరాల రాజేంద్ర, గజ్జె వెంకటేష్, గరిగంటి రామాంజనేయులు, జిడుగు రాజేష్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పామూరు పట్టణ అధ్యక్షుడిగా అమీర్ బాబు



పామూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ పామూరు పట్టణ అధ్యక్షుడిగా సయ్యద్ అమీర్ బాబు నియమితులయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం టిడిపి కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు నేతృత్వంలో శుక్రవారం టిడిపి పట్టణ కమిటీ ఎన్నిక జరిగింది. సయ్యద్ అమీర్ బాబును పట్టణ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డికి, తెలుగుదేశంపార్టీ పామూరు మండలాధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కదిరి బాబురావు కళాశాల విద్యార్థుల పుట్టగొడుగులు తయారీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అదేవిధంగా ఉద్యాన కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తయారుచేసిన పాలపుట్టగొడుగులను శుక్రవారం విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థ సారథికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన పార్థసారథి విద్యార్థులు విద్యాభ్యాసనలో భాగంగా పాలపుట్టగొడుగులను తయారు చేయడం అభినందనీయమని గ్రామాలలో ప్రజలకు ఉత్పత్తి చేసిన పుట్టగొడుగులు అదేవిధంగా కూరగాయలు, ఆకుకూరలు, పిండి పదార్థాలు ప్రజలు ఉపయోగించుకునేలా అందించాలని తెలిపి విద్యార్థులను అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపకులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవస్థానంలో పార్థసారధి పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సి.ఎస్.పురం జిల్లాపరిషత్ హైస్కూలు సమీపంలోని అభయాంజనేయస్వామికి శుక్రవారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థ సారథి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవ స్థానం అర్చకులు పార్థసారథిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి వెంట పలువురు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# వైభవంగా 'రథోత్సవం'



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణం మెయిన్ రోడ్ చేనేత సొసైటీ ఎదురుగా కొలువైన శ్రీఅభయ ఆంజనేయస్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి కార్యక్రమం ను పురస్కరించుకొని ఉదయం పంచ అమృత అభిషేకం, మధ్యాహ్నం దాదాపు ఆరు వేల మందికి అన్నదానం కార్యక్రమము నిర్వహించారు. రాత్రి ఎనిమిది గంటల నుండి శ్రీ సువర్చాల రహిత శ్రీ అభయ ఆంజనేయస్వామి రథోత్సవం కనుల పండువుగా జరిగింది.. రథోత్సవ కార్యక్రమాన్ని మాజీ హ్యాట్రిక్ ఏ ఎం సి చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి చేతులు మీదగా ప్రారంభించడం జరిగింది.. రథోత్సవం శ్రీ హరిహరి క్షేత్రం నుండి బయలు దేరి ప్రధాన రహదారి గుండా శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానం వరకు రథోత్సవం కొనసాగింది. రథోత్సవములు భారీగా భక్తులు పాల్గొని రామనామ సంకీర్తనతో పురవీధులు మారు మ్రోగింది. ఈ రథోత్సవం లో ఆలయ అర్చకులు శేషు శ్రీధర శర్మ, అధ్యక్షులు పుత్తూరు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నారాయణ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి పులిపాటి సాంబ శివ రావు, ఉప కార్యదర్శి గుద్దంటి పవన్ కుమార్, కోశాధికారి దొంతు వెంకటేశ్వర్లు, దేవస్థానం సభ్యులు బిక్కిని నాగేంద్ర, కడవ శ్రీనివాసులు, పల్లా గోపాల్ రావు, గుద్దంటి గోపినాథ్, చింతక్రింది అశోక్ కుమారి, వద్ది శంకర్ రావు, వాసి వెంకటేశ్వర్లు, కడవ రామకృష్ణ, ఉట్ల మురళీధర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్. విజయకుమార్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వాహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజల నుండి 40 అర్జీలు వచ్చినవి. సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించి ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు వివరించి అనంతరం అర్జీలను అందజేశారు. వీటిని ఆయా మండలాల అధికారులకు పంపించి పరిష్కారానికి ఈ మేరకు చర్యలు గైకొనసున్నట్టు సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్.విజయ్‌కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



పొదిలి, మేజర్ న్యూస్: ప్రతిరోజు యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం వాకర్స్, యోగ అసోసియేషన్ వారికి 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర 2025 గురించి అవగాహన కలిగించారు. అలాగే జూన్ 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు పైగా సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించేందుకు విశాఖ నగరం ముస్తాబు అవుతుందని చెప్పారు. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా ప్రాముఖ్యతను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించాలని, 40 శాతం మంది ప్రజలు యోగాంధ్రలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యోగాంధ్ర యాప్‌లో సుముఖంగా ఉన్న వారి వివరాలను నమోదు చేయాలని, వచ్చే నెల 21న పొదిలిలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పెద్దసంఖ్యలో ప్రజలు అందరూ కాలేజ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేయబోతున్న యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు, యోగ, వాకర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆరో మహాసభకు భారీగా తరలివెళ్లిన జర్నలిస్టులు



పొదిలి, మేజర్ న్యూస్ : ఒంగోలులో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ఆరవ మహాసభ కు పొదిలి , కొనకన మిట్ల మండలాల జర్నలిస్టులు భారీగా తరలి వెళ్లారు. ఏపీడబ్ల్యుజే యూనియన్ మహాసభకు తరలి వెళ్లిన వారిలో వెలుగు ఎడిటర్ రాధాకృష్ణ,ముల్లా బడే, సర్రా వెంకటేశ్వర రెడ్డి, రామకోటి రెడ్డి, అహ్మద్, కొండయ్య, బాల నరసయ్య, ఎర్రం రెడ్డి రాజశేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చిన్న తదితరులు ఉన్నారు.

## హెలిఫ్యాడ్ స్థలాన్ని పరిశీలించిన వైకాపా నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఆరుగాలం. కష్టపడి రైతులు పండించిన పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతు ఈ నెల 28వ తేదీన స్థానిక పొగాకు బోర్డును రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి , వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో హెలిఫ్యాడ్ స్థలాన్ని జగన్ మోహన్ రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు తలశిల రఘురామ్ ,జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,దర్శి శాసనసభ్యులు బుచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైస్సార్‌పీ సమన్వయకర్త అన్నా రాంబాబు, కంభం మాజి శాసన సభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త చుండూరి రవి,జిల్లా మాజి పి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ వై.ఎమ్.ప్రసాద్ రెడ్డి(బన్నీ) తదితరులు పరిశీలించారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు - స్పందించిన అధికారులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని సంతమాగులూరు నుండి లక్ష్మీపురం వైపు వెళుతున్న 11 కెవి విద్యుత్ తీగలు కేవలం ఐదు అడుగుల ఎత్తులో ఉండటంతో గ్రామస్తులు విద్యుత్ శాఖ ఏఈ దీపక్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారు ఇటీవల సంతమాగులూరు నుండి పాత మాగులూరు వెళ్లే రహదారిలో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో గుంటగ ఉండడంతో స్థల యజమాని సుమారు 7 అడుగుల మేర మట్టి తోలాడు గతంలో వేసిన కరెంటు స్తంభాలు కావడంతో కరెంటు తీగలు కిందగా వేలాడుతున్నాయి ఇటీవల గేదెలు మేపుకునే వ్యక్తి ఆ వైపు వెళ్లి త్రుటిలో తప్పించుకున్నాడు సమస్యను స్థానికులు విద్యుత్ శాఖ ఏ ఈ దీపక్ రెడ్డికి తెలియజేయగా స్పందించిన ఆయన అద్దంకి డీఈ మస్తానావు మార్టూరు ఏడి సురేంద్రబాబుకు సమస్య తీవ్రతను తెలియజేశారు. పైఅధికారుల ఆదేశాలతో ఏఈ దీపక్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి గంటల వ్యవధిలోనే సుమారు 9 అడుగుల ఎత్తులో తీగలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా స్థానికులు విద్యుత్ శాఖ సిబ్బందికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలసిన ఏఎంసీ చైర్మన్



పామూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులను ఒంగోలు మహానాడు లో శుక్రవారం కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ కలవడం జరిగింది.



# పసుపు జెండా మనందరి అజెండా





- మనమంతా ఒకే కుటుంబం
- 'మహానాడు' పసుపు సైనికులకు అతిపెద్ద పండుగ
- కడప 'మహానాడు'కు లక్షలాదిగా తరలివెళదాం
- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ, మంత్రి డాక్టర్ స్వామి పిలుపు
- ఒంగోలులో అట్టహాసంగా టిడిపి జిల్లా మహానాడు
- జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- మహానాడులో 39 కీలక అంశాలు తీర్మానం
- ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- మార్కాపురం ప్రత్యేక జిల్లా ఏర్పాటుపై ప్రభుత్వం కసరత్తు సిద్ధం
- అద్దంకి, కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలి
- ఒంగోలులో శాశ్వత జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు



ఒంగోలు, మేజర్‌న్యూస్:మనమంతా ఒకే కుటుంబం, పసుపు జెండే మన ఊపిరి, కపడలో జరిగే మహానాడుకు లక్షలాదిగా పార్టీ శ్రేణులు తరలిరావాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోల శ్రీబాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ అధ్యక్షతన శుక్రవారం నగర పరిధిలోని బృందావనం పంక్షన్ హాల్లో ప్రకాశం జిల్లా టిడిపి మహానాడు అట్టహాసంగా జరిగింది. ఈ మహానాడులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తముల అశోక్‌రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, ఎర్రగొండ పాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నేతలంతా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా ఇంచార్జ్ మంత్రి దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పేద, బడుగు వర్గాల పక్షాన నిలబడి వారిని అభివృద్ధి బాటలో నడిపించాలని తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. గత ఐదేళ్లలో ఒకదుష్టుడి పాలనతో రాష్ట్రం అన్ని రకాలుగాను చిన్నాభిన్నమైందని అన్నారు. ఆ దుష్టుడుని ఎదుర్కోవడానికి పార్టీలన్నీ ఏకమై కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్రం గత వైభవాన్ని సాధిస్తుందని అన్నారు. గత రాక్షస పాలనలో వేధింపులకు, అక్రమ కేసులకు గురైన పార్టీ కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ కార్యకర్తల పసుపు పండగ కడపలో జరుగుతుందని ఈ పండక్కి వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. గత రాక్షస ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకుల పై, కార్యకర్తలపై అక్రమ కేసులు వేధింపులు గురి చేశారని అలాంటి వారికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో సాధ్యమవుతుందన్నారు. పెద్దపెద్ద కార్యక్రమాలు చేస్తున్నప్పుడు చిన్న చిన్న తప్పులు లోటుపాట్లు జరగడం సహజమేనని వాటిని సమర్ధించుకొంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ధ్వంసమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. జగన్ మూడు రాజధానుల విధానాన్ని ప్రజలు వ్యతిరేకించారని, అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అని, ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అమలు చేయబోతున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవం, విశ్వాసానికి తెలుగుదేశం పార్టీ ప్రతీకని, తెలుగు వారి అభివృద్ధిలో విడదీయరానీ అనుబంధం ఉందన్నారు. మనం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న సమయానికి చాలామంది కష్టపడిన నాయకులకు పదవులు లభించాయని, త్వరలో స్థానిక సంస్థల్లోనూ ఇతరత పదవులు వస్తాయని కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. దర్శి ఇంచార్జి డా. గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ తెలుగువారి పౌరుషాన్ని దేశ విదేశాల్లో తెలియ చెప్పిన ఎన్టీఆర్‌కు చెప్పిన భారతరత్న అవార్డు ఇవ్వాల్సిందిగా తీర్మానం చేశారు. కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గం నుంచి మహానాడుకు పెద్దఎత్తున తరలి వెళ్లాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి వేధించారని అలాంటి రాక్షస గణానికి ప్రజలు పెద్ద మెజారిటీతో గుణపాఠం చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, యువమంత్రి లోకేష్‌ల నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పేద బడుగువర్గాల పక్షాన నిలబడిందని ఇలా నిలబడిన పార్టీ దేశంలో ఏ పార్టీ లేదన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు టీడీపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మంత్రి వర్గ సమావేశంలో దానిపై చర్చించారని తెలిపారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అంటే స్వర్గీయ ఎన్టీఆర్, నేడు చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి మూల కారకులని అన్నారు. కడపలో జరిగే మహానాడుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. వై.పాలెం ఇంచార్జి గూడూరి ఏరిక్షన్‌బాబు మాట్లాడుతూ కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడుకు పార్లమెంట్‌స్థాయిలో అన్ని నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. మహానాడు భారీఎత్తున విజయవంతం చేయడం వల్ల గత పాలకుడికి కనువిప్పు చేయాలని సూచించారు. ఎస్.ఎన్.పాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నియోజక వర్గంలో సాగుతున్నాయని అన్నారు. దీపం పథకం క్రింద గ్యాస్ అందిస్తున్నామని, అమరావతి రాజధానిగా పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా అందరూ ముక్తకంఠంతో ఆమోదించారు. కార్యక్రమంలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మహిళా కార్యకర్తలు తరలివచ్చారు.








# బహిరంగ మద్యంపై ఉక్కు పాదం

సూర్యా ప్రతినిధి బాపట్ల: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు గురువారం రాత్రి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసారు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి వల్ల అసాంఘిక చట్ట వ్యతిరేక ఘటనలు, నేరాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో ఉన్న వారు ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించడం, గొడవలు, దౌర్జన్యం, ఇతర పలు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఆ సమయంలో చిన్న తగాదాలు కూడా తీవ్రమైన నేరాలుగా పరిణమించే అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలకు కూడా కారణమవుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లే ప్రజలకు.. పబ్లిక్ ప్రదేశాల్లో ఈ రకమైన ప్రవర్తన భయాందోళనలు కలిగించే అవకాశం ఉంటుందన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం



సేవించడం ఒక చట్ట విరుద్ధ చర్య మాత్రమే కాదు, అది సమాజ శాంతి భద్రతలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అందువల్ల ఇటువంటి చర్యల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. గత రాత్రి జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 51 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. వారిని సంబంధిత న్యాయ స్థానాలలో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. 2025 జనవరి నుండి ఇప్పడి వరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం



సేవించిన 2550 మందిపై కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాలలో అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడి లక్ష్యంతో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా, ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన యడల సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి, (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 100/112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయాలి: సిపిఎం గంగయ్య

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బర్లీ పొగాకును తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేసి పొగాకు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య.బాపట్ల సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన పత్రికా సమావేశంలో గంగయ్య మాట్లాడుతూ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పొగాకు పరిస్థితిపై మంత్రుల బృందం తో ముఖాముఖి ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి నెల నుండి ఇప్పటివరకు అనేక పర్యాయాలు రైతులతో మాట్లాడడం గ్రామాలు పర్యటించడం జరిగింది. ఈ నెలలోనే రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉప్పుటూరు గ్రామంలో పర్యటించి కొనుగోలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గుంటూరులో కంపెనీ ల వాళ్ళతో దఫాల వారీగా చర్చలు జరిగాయి కానీ ఇంతవరకు గ్రామాల్లో పొగాకు కొనుగోలు



చేయలేదు.పొగాకు రైతులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారు.అప్పుల వాళ్ళ ఒత్తిడి కూలీలకు సైతం డబ్బులు ఇవ్వలేని పరిస్థితుల్లో బంగారం మొత్తం అప్పు తీరిస్తేనే మరలా తిరిగి రుణం ఇస్తామని బంగారం రుణాలు చెల్లించాలని బ్యాంకులు ఒత్తిడి చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. పొగాకు కంపెనీలు ప్రధానంగా జిపిఐ రైతులను ప్రోత్సహించి. తప్పనిసరిగా పంటను విరివిగా వేయండి మంచి రేటు వస్తుంది మేము కొంటామని రైతులను నమ్మించి మోసం చేసిది. మోసం చేసిన కంపెనీల పై చర్యలు తీసుకోవాలని కంపెనీల పై ఒత్తిడి పెంచాలని కోరారు. ప్రభుత్వమే నేరుగా రంగంలోకి దిగి మార్క్ఫెడ్ ద్వారా టుబాకో బోర్డు ద్వారా కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా కానీ కొరుగోలు చేయించాలని గంగయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పొగాకు క్రాఫ్ హాలిడే ప్రకటించాలని చెప్పడం కూడా సరికాదని ఏ పంటలకు గిట్టుబాటు ధరలు లేని పరిస్థితుల్లో ప్రభుత్వమే రంగంలోకి దిగి గిట్టుబాటు ధరలు కల్పించడానికి కృషి చేయాలని అలాగే జిల్లా కలెక్టర్ లీడ్ బ్యాంకు అధికారులు బంగారం రుణాలపై వత్తిడి చేయకుండా రెన్యువల్ చేయాలని ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇంకా ఈ సమావే సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి కొండయ్య పాల్గొన్నారు.

# జగన్ ప్రశ్నలకు మీ వద్ద సమాధానం ఉందా చంద్రబాబు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో లిక్కర్ స్కామ్ జరిగిందంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తూ అటు ఐఏఎస్ అధికారులను రాజకీయ నాయకుల పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అరెస్టు చేస్తున్నారు తప్ప ఇంతవరకు లిక్కర్ స్కాం కేసులు ఏం పురోగతి సాధించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికుటి అశోక్ బాబు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం వేమూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించిన ఒక్కదానికన్నా మీ దగ్గర సమాధానం ఉందా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే లిక్కర్ స్కాంలో వైసిపి నేతలను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే అధికారులను అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా లిక్కర్ స్కాం కేసులో పురోగతి ఉంటే కేసు వివరాలు బయట పెట్టాలని అశోక్ బాబు సవాల్ విసిరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్క పెన్షన్ తప్ప ఏ హామీ నెరవేర్చలేదన్నారు. ఉచిత గ్యాస్ ఇచ్చామంటున్న ప్రభుత్వం ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చింది కూడా సమాచారం లేదన్నారు. మహిళలందరూ తమకు ఉచిత గ్యాస్ అందలేదని అంటున్నారని, పెన్షన్ల విషయంలో కూడా కొంత మందికి అక్రమ ంగా తీసివేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇంతవరకు లేదని,అమ్మ ఒడి ఇదిగో ఇస్తున్నాం అదిగో ఇస్తున్నామంటూ తాత్సారం చేస్తున్నారని,రైతుల కందించే రైతు భరోసా ఇంతవరకు పత్తా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల దృష్టి మళ్లించడానికి తప్పుడు కేసులు బనాయిస్తూ వైసిపిపై నిందల మోపుతుందని అశోక్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అశోక్ బాబు హెచ్చరించారు.

# వైన్‌షాప్ యాజమాన్యం దుకాణాల సమయపాలన పాటించాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పరిధిలో గల మద్యం దుకాణాల సమయపాలనపై బాపట్ల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి (ఇంఛార్జ్) బి.వెంకటేశ్వర్లు వారి సిబ్బంది, బాపట్ల స్టేషన్ సిబ్బందితో కలిసి గురువారం రాత్రి అకాస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ప్రొహిబిషన, ఎక్సైజ్ ఇంచార్జ్ అధికారి బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం షాపులు ఉదయం 10గంటల నుండి రాత్రి 10గంటల వరకు నిర్వహించుచున్నారు. తదుపరి, బాపట్ల జిల్లాలోని ఏడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని షాపుల పని వేళలు,




ఎం ఆర్ పి ఉల్లంఘనలు, బెల్టు షాపుల నిర్వహణ పై జిల్లా టాస్క్ ఫోర్స్, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో నిరంతరం నిఘా ఉంచుతున్నామని జిల్లాలోని అన్నీ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలోని ఏవైనా మద్యం దుకాణాలు నిబందనలు అతిక్రమించి కేటాయించిన సమయానికన్నా ముందుగా షాపులు తెరచిన లేదా రాత్రి సమయాలలో ఎక్కువసేపు విక్రయాలు చేస్తున్న ఆయా మద్యం దుకాణాల యజమానులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కేంద్ర మంత్రుల భేటీలో సీఎంతో ఎంపీ తెన్నేటి



సూర్య ప్రతినిధి బాపట్ల: శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, సీఆర్ పాటిల్, ప్రహ్లాద జోషీలతో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి పాల్గొన్న లోకసభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, తదితర కేంద్ర మంత్రులు.

## అంగలకుదురు మరణం బిజెపికి తీరనిలోటు



బాపట్ల మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా లీగల్ సెల్ కన్వీనర్, చీరాల రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు అంగలకుదురు నటరాజన్ హఠాన్మరణం చెందడం పట్ల బాపట్ల బీజేపీ శ్రేణులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు దూరం కావడం అత్యంత బాధాకరం అని జిల్లా మాజీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ అన్నారు. చీరాలలో ఆయన స్వగృహంలో ఉన్న పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, మోహన్ గౌడ్, ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, ముప్పల శ్రీనివాసులు, కరిముల్లా, వల్లూరి భావనారాయణ, విశ్వహిందూ పరిషత్ నాయకులు శివనారాయణ, ప్రతాప్ తదితరులు హాజరై నివాళులు అర్పించారు

## ఘనంగా హనుమాన్ జయంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: హనుమత్ జయంతి సందర్భంగా శ్రీ అనంత కోదండ రామస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారికి పుష్పాలంకరణ చందనాలంకరణతో ఆంజనేయ స్వామి వారికి భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించుకుని తీర్థప్రసాదాలు తీసుకుని వారి మనసులోని కోరికలు స్వామివారికి విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శిద్దా హనుమంతరావు వారి ధర్మపత్ని పుష్పలత ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కళా రంగం పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి వారిచే సంగీత విభావరి నిర్వహించబడినది డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ, యు. లక్ష్మీ తులసి, జి.ఉమాదేవి, డి.కోటేశ్వరరావు, టి.బాలాజీ, పి.వసంతరావు మొదలగు గాయనీ గాయకులు పాల్గొని భక్తి సంగీత విభావరి నిర్వహించి అందరి ఆశీస్సులు పొందారు.

## పాముకాటుకు గురైన వ్యవసాయ కూలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వ్యవసాయ పనుల్లో భాగంగా పొద్దుపోయే వరకు పొలం దగ్గర ఉన్న పశువులను ఇంటికి తోలుకుని శుక్రవారం సాయంత్రం వస్తుండగా చీకటి లో పాముకాటుకు గురయ్యారు. దీంతో ధైర్యంగా రామకృష్ణ గ్రామంలో ని తన కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే భట్టిప్రోలు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వచ్చారు. అప్పటికే వైద్యశాలలో అందుబాటులో ఉన్న హెల్త్ అసిస్టెంట్ అనగాని తిరుమలరావు,ఏ ఎన్ ఎమ్ మేరీ,ఆయమ్మ శివమ్మ, బాధితునికి ప్రధమ చికిత్స అందించారు.పరిస్థితి ప్రమాదం తీవ్రత నుంచి రామకృష్ణ బయట పడ్డారు.వైద్యశాలలోనే చికిత్స అందిస్తున్నారు. సకాలంలో తీసుకురావడం వలన ప్రమాదం నుంచి బయట పడటం జరిగిందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## టోర్నమెంట్ మైదానంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండలం లోని సంగుపాలెం గ్రామంలో ప్రారంభమైన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా, క్రీడా స్ఫూర్తితో కొనసాగుతున్నాయి. శుక్రవారం చందోలు యాజలి మధ్య మ్యాచ్ జరిగింది. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర వర్మ జన్మదిన సందర్భంగా క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆటను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాలాది లోకారాధ్యులు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కడియాల ప్రసాద్ పార్టి నాయకులు, మండల మహిళా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ గ్లోరీ యానెట్ సౌపాటి, యువకులు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్ ఏర్పాట్లు కొరకు కమిటీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

## టిడిపి నేతలు సన్మానించిన నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మండలటిడిపి నేతలు ను నాయకులు సన్మానించారు. నూతనంగా దరిశి పట్టణ టిడిపి అధ్యక్షులుగా పుల్లలచెరువు చిన్న దర్శి మండల టిడిపి అధ్యక్షులుగా మారెళ్ల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఇరువురిని టిడిపి నాయకులు గుర్రం బాలకృష్ణ కల్లూరు సుబ్బు అంబటి వెంకటేశ్వర్ రెడ్డి సన్మానించారు. పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి



సూర్య ప్రతినిధి బాపట్ల: మహానంది పుణ్యక్షేత్రం దర్శనం చేసుకుని కారులో ఇంటికి వస్తున్న క్రమంలో ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కోమరోలు మండలం వద్ద జాతీయ రహదారిపై ప్రమాదానికి గురై బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామానికి చెందిన ఘటనా స్థలంలో ఆరుగురు మరణించగా ఇద్దరూ చిన్నారులకు గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తీవ్ర దిగ్భ్రాంతికి గురై మృతులకు నివాళులు తెలిపి వారి కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందని తెలియజేశారు.మృతుల వివరాలు: గజ్జల నరసింహ (33), బచ్చు సందీప్ (30),గజ్జల బబ్లు(29), కర్రెద్దుల దివాకర్, గజ్జల భవాని (20) గజ్జల అంకాలు.

## డిఎంహెచ్‌వన్‌ని కలసిన ఖలీం



బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మను, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, 104 మోడల్ ఆఫీసర్ డాక్టర్ బ్రహ్మం ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు 104 రీజినల్ బృందం. 104 ద్వారా మే 16 నుండి నూతన సేవలు అందిస్తున్న భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ ఖలీం, జిల్లా 104 సంచార చికిత్స మేనేజర్ జె నాగేశ్వరరావు, చీరాల డివిజన్ ఓయి, సిహెచ్ కృపా సాగర్ పాల్గొన్నారు.

# అధికారులపై చర్యలు తీసుకోండి: కాలేషా



సూర్య ప్రతినిధి బాపట్ల: బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక గిరిజనుల దివ్యాంగుల సమస్యల పరిష్కార గ్రీవెన్స్ లో నవ్యాంధ్ర దివ్యాంగుల హక్కుల సేవా సమితి అధ్యక్షులు కాలేషా దివ్యాంగుల సమస్యలను తెలుపుతూ వివక్ష చూపుతున్న అధికారులపై ఫిర్యాదు చేస్తూ జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి అర్జీ అందించారు. తనతో పాటు వచ్చిన దివ్యాంగుడు అర్జీ స్వీకరించటానికి కలెక్టర్ నేరుగా వారి వద్దకే వచ్చి అర్జీ పరిశీలించి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అర్జీలోని వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లాలోని దివ్యాంగులకు సంక్షేమ పథకాలు అందాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కారణం బాపట్ల జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన సీనియర్ సహాయకులు గ్రంధి రవితేజ వలన సకాలంలో పథకాలు అందటం లేదు ఎన్. హెచ్. ఎఫ్. డి. సి. రుణాలకు దరఖాస్తులు స్వీకరించి బాపట్ల జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు అందించాలని దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలను పాటించలేదు. బాపట్ల జిల్లాలో దివ్యాంగులకు ఇచ్చే యూనిక్ ఐ.డి. కార్డులు నేటికీ 20% కూడా పంపిణీ చేయలేదు. ప్రభుత్వం ఇచ్చే ట్రై సైకిళ్లు మరియు ఇతర ఉపకరణములు సకాలంలో అందటం లేదు. పార్లమెంట్ సభ్యులు ద్వారా ఇచ్చే నిధులతోనే గత రెండు సంవత్సరాల నుండి అలింకో క్యాంపు ల ద్వారా ట్రై సైకిళ్లు అందిస్తున్నారు. 40 లక్షలతో సుమారు 700 ట్రైసైకిళ్లు తయారు చేసి పంపిణీ చేయమని ప్రభుత్వం ఆదేశించిన సంవత్సర కాలంగా ట్రై సైకిల్ తయారీని చేపట్టలేదు ముఖ్యంగా ప్రభుత్వాలు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న బాపట్ల జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు మోకాళ్ల నొప్పుతున్నారు దివ్యాంగుల పట్ల వివక్షత చూపిస్తున్నారు.



## వైభవంగా పోలేరమ్మ తల్లికి జలాధివాసం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి లో ఈనెల 20వ తేదీ నుండి దర్శి పట్నం అద్దంకి రోడ్డులో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ తల్లి, బొడ్డు రాయి స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పోలేరమ్మ తల్లి జలాధివాసంకు మహిళా భక్తులు పోటెత్తారు. శుక్రవారం నాలుగో రోజు పోలేరమ్మ తల్లికి జలాధివాసం పోసేందుకు మహిళలు భక్తులు ఉదయం నుండి భక్తిశ్రద్ధలతో నీళ్ల బిందెలను నెత్తిపై పెట్టుకుని ఆలయము చుట్టూ ప్రదక్షణలు చేస్తూ ఒక్కొక్క మహిళా భక్తులు మూడు బిందెలు దగ్గర నుండి ఐదు బిందెల వరకు జలాధివాసం పోసి తమ భక్తిని చాటుకున్నారు. మహిళా భక్తులు అనంతరం ప్రసాదం స్వీకరించి శ్రీ పోలేరమ్మ తల్లి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పరంకుశ శ్రీ కృష్ణ చైతన్య విలేకరుల తో మాట్లాడుతూ శ్రీ పోలేరమ్మ తల్లి ఉత్సవాలు ఈనెల 20వ తేదీ నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని ఆదివారం ఉదయం 10 గంటల వరకు జలాధివాసం జరుగుతాయని,సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి గ్రామోత్సవాన్ని జయప్రదం చేయాలని కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమము మొత్తం ఆలయ ధర్మకర్త కన్నా రమణారెడ్డి,కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయని ఆలయ అర్చకులు పరంకుశం శ్రీకృష్ణ చైతన్య, పరంకుశ హేమలతలు తెలిపారు.

## సమర్థవంతంగా కిషోర్ వికాసం అమలు

చీమకుర్తి, మేజరన్యూస్: స్త్రీమరియు శిశు సంక్షేమ శాఖ మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్సీడీపీవో పిఆర్ ఇవాంజెలిన్ కిషోరి వికాసం కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేయాలని పేర్కొన్నారు మద్దిపాడు ప్రాజెక్టుసీడీపీవో పిఆర్ ఇవాంజెలిన్ ఆధ్వర్యంలో చీమకుర్తి మండలం లో మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమా ల ప్రణాళికను అంగన్వాడి కార్యకర్తలు పక్కాగా అమలు చేయాలన్నారు ఈనెల 2 నుంచి జూన్ 10 వా తేదీ వరకు అన్ని కేంద్రాల్లో ప్రణాళికలో సూచించ నా కార్యక్రమాలను తప్పకుండా పాటించాలని సూచించారు బాలల హక్కులు రక్షణ ఫోక్స్ చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆడపిల్లల పట్ల లింగ వివక్ష అసమానతలు ఉన్నత విద్య నైపుణ్యాలు కెరీర్ మార్గదర్శకత్వం సైబర్ నేరాలు ఆర్థిక అంశాల నిర్వహణ పొదుపు సాధికారత శారీరక వ్యాయామం క్రీడలు ఆటలు ప్రాముఖ్యత బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ట భావాలు నివారణ పై మహిళా సంరక్షణ కార్యదర్శిలు ఐసిడిఎస్ సూపర్వైజర్ K. ప్రమీల ఆశా వర్కర్లు Voas సంబంధిత అధికారులు అవగాహన



కల్పించాలన్నారు ప్రతి మంగళవారం శుక్రవారం జూన్10 వ తేదీ వరకు అన్ని సచివాలయాల్లో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడును అని తెలియజేశారు. శుక్రవారం చీమకుర్తి సెక్టార్ లోని ఆర్‌సిపురం, క్రిస్టియాన్ పాలెం సచివాలయాల్లో కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఎన్‌ఎం ఎం ఎస్ అంగన్వాడీ ఆయాలు ,కిషోర్య బాలికలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలి: కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణా సమావేశ మందిరం యోగానంద క్యాంపెయిన్ అంశంపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు గ్రామస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదు లక్షల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో సూర్యలంక రామాపురం బీచ్ లో 2500 నుంచి 5000 మందితో కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు జరుగుతుందని ప్రతి మండలం ప్రతి మున్సిపాలిటీ ప్రతి గ్రామంలో యోగ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. పిట్టలవానిపాలెం లోని కేరి యోగ న్యాచురోపతి కళాశాల ఉందని అందులో 200 మంది వరకు విద్యార్థులు ఉన్నారని వారికి యోగా నేర్పించేందుకు అక్కడ పనిచేసే టీచర్లను యోగా గురువుగా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇంటెలిజెన్స్ హెడ్‌కానిస్టేబుల్ వెంకటరాజు మృతి

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఇంటెలిజెన్స్ ఐజీ పి.హెచ్.డి. రామకృష్ణ

దిగ్భ్రాంతి చెందిన జిల్లా ఎస్పి తుషార్ డూడి - పోలీసు లాంచనాలతో ముగిసిన అంత్యక్రియలు





చీరాల, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో బాపట్ల జిల్లా ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కీర్తి వెంకటరాజు (45) మృతి చెందిన సంఘటన పెదనందిపాడు పర్చూరు రహదారిలో శుక్రవారం వేకువ జామున జరిగింది. చీరాల పట్టణానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ 1924 కె.వెంకట రాజు, ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం గుంటూరు నుండి చీరాలకు కారులో వస్తుండగా అర్ధరాత్రి సమయంలో పెదనందిపాడు, పర్చూరు రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినాడు. ఈ ఘటనలో ఆయనలో కారులో తనతో పాటే ఉన్న స్నేహితుడు గుప్తాకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా శుక్రవారం అయన స్వస్థలమైన చీరాల పట్టణంలోని స్థానిక స్మశాన వాటికలో వారి కులాచారాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. ఇంటెలిజెన్స్ హెడ్‌కానిస్టేబుల్ కె.వెంకటరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ పి.హెచ్.డి రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపినారు. అంకిత భావంతో విధులు నిర్వహించే వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. అతడి కుటుంబానికి పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుందని తెలిపారు. ఇంటెలిజెన్స్ ఐజీ పి.హెచ్.డి. రామకృష్ణ ఐపీఎస్ కె.వెంకటరాజు పార్థివదేహానికి పుష్పాంజలి సమర్పించి ఘన నివాళి అర్పించారు.తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చినారు. పోలీస్ శాఖ నుండు మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 1లక్ష నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. చీరాల డిఎస్పీ మోయిన్, రీజినల్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్ వి.శ్రీరామ్, బాపట్ల ఇంటిలిజెన్స్ ఇన్స్పెక్టర్ జి.వి. నారాయణ, చీరాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూష ణం, చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది కె.వెంకట రాజు అంతిమయాత్రలో పాల్గొని స్థానిక స్మశాన వాటికలో కులాచారాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు.

## సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

### ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్

### ఎస్.ఎన్.పాడు నియోజవర్గం నుంచి 40అర్జీలు

చీమకుర్తి,మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్.విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని నాగులుప్పలపాడు, మద్దిపాడు, చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల నుంచి 40 అర్జీలు వచ్చాయి. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం, పెన్షన్లు, రుణాలు తదితర వాటిలకి సంబంధించి అర్జీలు రావడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ అధికారులతో ఫోనులో మాట్లాడి ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబము సంతోషంగా ఉండా లనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం 5సంవత్సరాల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబర్లి పొగాకు నిల్వలను పరిశీలించిన వ్యవసాయాధికారి

ముండ్లమూరు మేజర్ న్యూస్. మండలంలోని ఉల్లగల్లు, పసుపుగల్లు, పోలవరం గ్రామాల్లో వ్యవసాయ అధికారి ఎండి. ఫరూక్ శుక్రవారం నల్ల బర్లి పొగాకు సాగుచేసిన రైతులతో మాట్లాడి పొగాకు నిల్వ లను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏ ఏ గ్రామాల్లో రైతులు నల్ల బర్లి పొగాకును పండించారు, వారి వద్ద ఎన్ని క్వింటాలు పొగాకు నిల్వ ఉన్నదో అంచనాలు



వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నల్ల బర్లి పొగాకు సాగుచేసిన రైతులు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు వచ్చి పొగాకు వివరాలు తెలియజేయాలని, ఏపీఏఐఎంఎస్ యాప్ లో పొగాకు నిల్వలను నమోదు చేయడం ద్వారా ప్రభుత్వం వారు వాటి ద్వారా తగు చర్యలు తీసుకునేందుకు సహాయపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, నరేంద్ర, ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.



## వైభవంగా గంగమ్మతల్లి ఉత్సవాలు ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సి.ఎస్.పురంలోని శ్రీగంగమ్మతల్లి దేవస్థానం తిరునాళ్ళ ఉత్సవాలను శుక్రవారం ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం పరిసరాలను విద్యుత్ దీపాలంకరణ పచ్చనిపందిర్లు రంగులతో అలంకరణ చేశారు. అదేవిధంగా శుక్రవారం మేళాతాళాలు తప్పెట్లు బాణసంచా పేలుళ్ళ మధ్య పుట్టబంగారం తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలో అమ్మవారికి అభిషేకం వివిధ రకాల పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు పూలమాలలు నిమ్మకాయల దండలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం కమిటీ నిర్వాహకులు, పలువురు ప్రముఖ నాయకులు, పురప్రముఖులు, గ్రామాల నుండి పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కోలాటం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## చంద్రబాబు దేశానికి దిక్సూచి

### టిడిపి సంస్థగత ఎన్నికల్లో పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళుతున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు రాబోయే రోజుల్లో దేశానికి దిక్సూచిగా నిలుస్తారని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వలో టిడిపి కార్యాలయంలో పట్టణ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షుడు యిర్రి కోటిరెడ్డి, కార్యదర్శి నొస్సం నాగేంద్ర చారి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పామూరు మేజర్ పంచాయతీ పట్టణ అధ్యక్షులుగా సయ్యద్ అమీర్ బాబు ఎంపిక కావడం పట్ల తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షెక్. గౌస్‌బాషా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 25న వైఎస్ఆర్సిపి సమావేశం

### - ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి



కొత్తపట్నం, వైయస్సార్సీపి ఒంగోలు నియోజక వర్గ విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 25న ఆదివారం సాయంత్రం గం.4:30 నిమిషలకు ఒంగోలులోని సాయి ఐటిఏ పంక్షన్ హల్ నందు, హౌసింగ్ బోర్డ్ ఎదురు, పాత బైపాస్ రోడ్డు ఒంగోలులో జరుగును. కొత్తపట్నం మండల కమిటీ, మండల అనుబంధ కమిటీ సభ్యులు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ పార్టీ కమిటీలు, గ్రామ యువజన కమిటీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ పార్టీ అధ్యక్షులు, పార్టీ పెద్దలు, ముఖ్య నాయకులు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి పిలుపునిచ్చారు.

## ఒంగోలులోరాజమాత అహల్యాబాయ్ హోల్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలి

### - కలెక్టర్‌కు అమ్మా ఫౌండేషన్ వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణ పరిసర ప్రాంతాలలో భారతీయ మహిళామృతులకు స్ఫూర్తిదాయకమైన నాయకురాలు రాజమాత శ్రీ అహిలియాభాయ్ హెూల్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి భావితరాలకు ఆమె చేసిన గొప్ప పనులను అనుక్షణం గుర్తు ఉండేలా చేయాలని అందుకుగాను విగ్రహ ఆవిష్కరణ కోసం స్థలం కేటాయించటంతో పాటు అన్ని రకముల అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, మ్యాజిస్ట్రేట్‌కి అమ్మా ఫౌండేషన్, మహిళ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.విజయరావు వినతి పత్రం ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ దనిశెట్టి రాము, బిజెపి జిల్లా కార్యదర్శి తీగల సత్యవతి, బిజెపి మండల అధ్యక్షురాలు దేవరపల్లి శ్రీలక్ష్మి, బిజెపి ధార్మిక సెల్, కన్వీనర్ సీతారామయ్య, విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు, సోమ సుబ్బారావు, ఈమని బలరాం తదితరులు పాల్గొన్నారు.

